teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 165 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 9 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## 1056 డీఎస్సీ పోస్టులకు అభ్యర్థుల పెండింగ్లో ఎంపిక

### వివరాలను వెల్లడించిన రాష్ట్ర విద్యాశాఖ


హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ 11వేల డిఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఫలితాలు ఇటీవల విడుదల చేసింది. వివిధ జిల్లాల వారీగా డిఎస్సి పోస్టుల వివరాలను విద్యాశాఖ మంగళవారం వెల్లడించింది. మొత్తం 11 వేల 62 పోస్టులకు గానూ 10 వేల6 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్టు విద్యా శాఖ తెలిపింది. మిగిలిన 1056 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక పెండింగ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. 1056 పోస్టుల్లో సెలక్ట్ అయిన అభ్యర్థులు కోర్టు కేసులు, వివిధ కారణాల వల్ల పెండింగ్ లో ఉన్నారు.



## విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాచారం

### ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటన



ఖమ్మం జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం కలెక్టరేట్లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష

మిగతా 2 లో



## నేడే టీచర్ల నియామక తుది ప్రక్రియ

### ఇప్పటికే జిల్లా విద్యాశాఖ కార్యాలయాల నుండి ఫోన్స్

### ప్రత్యేక బస్సుల ద్వారా ఎల్బీ స్టేడియానికి తరలింపు

### నియామక పత్రాలు అందజేయనున్న సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ డీఎస్సీ నియామక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. దసరా పండుగకు ముందే అక్టోబర్ 9వ తేదీన డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందిజేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. సీఎం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు సెలక్షన్ ప్రాసెస్ ను పూర్తి చేశారు. ఈ మేరకు డీఎస్సీ సెలెక్టెడ్ క్యాండిడేట్స్‌కు జిల్లాల విద్యాశాఖ కార్యాలయాల నుండి ఫోన్ కాల్స్ వెళ్తున్నాయి.

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు ఇవాళ (2024, అక్టోబర్ 8) ఫోన్ కాల్స్ చేసిన అధికారులు 2024, అక్టోబర్ 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో టీచర్ల నియామక ప్రక్రియ ఉందని 3 పాస్ పోర్ట్ సైజ్

మిగతా 2 లో

## మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

### ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఇప్పటికే కసరత్తులు ముమ్మరం చేసిన ప్రభుత్వం

### డీపీఆర్ సిద్ధం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ఆదేశాలు



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు పెద్ద పీట వేస్తుంది. ఇప్పటికే డిజిటల్ కార్డుల్లో ఇంటి యజమానిగా మహిళనే చేర్చుతుంది. రిజర్వేషన్లలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది.

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తాజాగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కసరత్తులు ముమ్మరం చేసింది ప్రభుత్వం. మంగళవారం మంత్రుల ఆధ్వర్యంలో కీలక చర్చలు జరిగాయి. డీపీఆర్ సిద్ధం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. రవాణా, బీసీ సంక్షేమ

మిగతా 2 లో



## ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకవ్యక్తి కమిషన్

### ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు

### మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం భేటీ

### జిల్లాల వారీగా పర్యటించనున్న ఉప సంఘం

### నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు మందకృష్ణ మాదిగ పిలుపు

.. వివరాలు 2లో



## కులగణనపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమీక్ష

### నిర్దిష్ట డెడ్‌లైన్ పెట్టుకోవాలని అధికారులకు ఆదేశాలు

### నెల రోజుల వ్యవధిలోనే పూర్తి చేయాలని స్పష్టం

స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన తప్పనిసరి కావడంతో వీలైనంత తొందరగా ఆ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. కొత్తగా బీసీ కమిషన్ ఏర్పాటైన వెంటనే గత ప్రభుత్వంలో జరిగిన కసరత్తుపై రివ్యూ జరిగింది. దాదాపు నెల రోజులు కావస్తున్నా ఆ కార్యాచరణ ప్రారంభం కాకపోవడంతో దృష్టి పెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో మంగళవారం సమీక్షించారు.

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): నిర్దిష్ట డెడ్‌లైన్ పెట్టుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన మంత్రి నెల రోజుల వ్యవధిలోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కులగణన చేపట్టడానికి అనుసరించిన విధానాలపైనా ఈ సమావేశంలో స్టేట్ బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు, వివిధ శాఖల అధికారులతో మంత్రి లోతుగా చర్చించారు. ఇప్పటికే కర్ణాటక, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు, బీసీ కమిషన్‌లు రూపొందించిన మార్గదర్శకాలను తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్

మిగతా 2 లో

## 70వ జాతీయ చలనచిత్ర అవార్డు ప్రదానం చేసిన రాష్ట్రపతి

### మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం న్యూఢిల్లీలో 2022 సంవత్సరానికి 70వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దిగ్గజ నటుడు మిథున్ చక్రవర్తికి సినీ రంగంలో అత్యున్నత గుర్తింపు దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ కూడా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, అవార్డు


మిగతా 2 లో



## బతుకమ్మ సందర్భంగా ప్రజల్లోకి మంత్రి సీతక్క గొప్ప సందేశం

బతుకమ్మ అంటే పూల పండుగ, ప్రకృతి పండుగ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే ఒక వేడుక. బతుకమ్మ పండగను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. సచివాలయం మొదలుకుని మారుమూల పల్లెల వరకు సకల జనులు సామూహికంగా బతుకమ్మ ఆడుతున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): అయితే బతుకమ్మ పండగను కేవలం సాంస్కృతిక వేడుకకే పరిమితం చేయకుండా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చెరువులను కాపాడాలనే గొప్ప సందేశాన్ని ప్రజల్లోకి



## డిజిటల్ క్రాప్ సర్వేకు అంగీకరించిన ఏఈవోలు

### ఈ మేరకు ఉద్యోగుల జేఏసీ శాఖ కార్యదర్శితో చర్చలు

### ఏఈవోల సమస్యలను పరిష్కారానికి సంసిద్ధత వ్యక్తం

2



## ట్యాంక్‌బండ్‌పై 10వేల మహిళలతో బతుకమ్మ ఉత్సవాలు

### ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 10న దాదాపు 10వేల మంది మహిళలతో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సద్దుల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

మిగతా 2 లో

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక కఠిన చర్యలే

### సారథి వాహన్ పోర్టల్ పై మంత్రి పొన్నం అధికారులతో సమీక్ష



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సచివాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సారథి వాహన్ పోర్టల్ పై ఆయన

మిగతా 2 లో

## ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ జాయింట్ కమిటీలో ఈటలకు కీలక స్థానం

### కమిటీ చైర్మన్ గా మల్కాజిగిరి ఎంపీ ఈటల

### ధర్మపురి అర్వింద్ కు సభ్యుడిగా ఛాన్స్



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ కు చెందిన ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ జాయింట్ కమిటీలో ఈటల రాజేందర్ కు కీలక స్థానం దక్కింది. ఈ కమిటీ చైర్మన్ గా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు స్పీకర్ ఆమోదంతో లోక్ సభ సచివాలయం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15 మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులు మెంబర్లుగా ఉన్నారు. తెలుగు ఎంపీల్లో నిజామాబాద్ ధర్మపురి అర్వింద్ కు సభ్యుడిగా ఛాన్స్ దక్కింది.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ

## ఇప్పటికే పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయ-ంబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

**ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు**

దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు.

# విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్



మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూడదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చించారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాలకు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్, మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్ ఎంపిక చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకవ్యక్తి కమిషన్



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకవ్యక్తి కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మంగళవారం సచివాలయంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. ఈ సమావేశానికి మంత్రులు దామోదర్ రాజనరసింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జెనరల్ సుదర్శన్ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు హాజరయ్యారు. ఏకావ్యక్తి కమిషన్ నియామకంలో అడ్వకేట్ జనరల్ సూచనలను పరిగణలోకి తీసుకోవాలని ఉపసంఘం తీర్మానించింది. అంతే కాకుండా ఏకవ్యక్తి కమిషన్ చట్టపరంగా పటిష్టంగా ఉండడంతో పాటు కమిషన్ సిఫారసులను అమలులోకి తీసుకొస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండేలా నియామకం జరిగేలా చూడాలని ఉపసంఘం ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లోకసభ సభ్యులు మల్లు రవి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నాలుగో సారి మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది.

**జిల్లాల వారీగా పర్యటన**

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉద్యోగ నియామకలతో సహా నివేదికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల వారీగా పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని టైమ్‌బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా యుద్ధ ప్రాతిపదికన బీసీల సాంఘిక ఆర్థిక గణన చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయలన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు మందకృష్ణ మాదిగ పిలుపు

నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే 11 వేల టీచర్ పోస్టుల భర్తీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్నదని విమర్శించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన ఆయన ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈరోజు అన్ని జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టాలని పిలుపునిచ్చారు. కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. తేనె పూసినట్లుగా తియ్యటి మాటలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగలకు నమ్మద్రోహం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెబితే ఈ తీర్పు వచ్చిన అరగంటలోనే రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఈ దేశంలోనే అందరికంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని కానీ మాలల ఒత్తిడితో నమ్మకద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.

# నేడే టీచర్ల నియామక తుది ప్రక్రియ



మొదటి పేజీ తరువాయి

ఫోటోలతో ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అటెండ్ కావాలని సూచించారు. నేడు ఉదయం 9 గంటలకు అన్ని జిల్లాల కలెక్టర్ల ఆఫీసుల నుండి డీఎస్సీలో ఎంపిక అభ్యర్థులను ప్రత్యేక బస్సుల ద్వారా ఎల్బీ స్టేడియానికి తీసుకురావడానికి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందివ్వనున్నారు. కాగా, 11,063 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల డీఎస్సీ తుది ఫలితాలు వెలువడగా.. కొత్తగా ఎంపికైన టీచర్లకు అక్టోబర్ 9వ తేదీన అపాయింట్మెంట్ లెటర్స్ అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీనికి అనుగుణంగా రేపు సెలెక్టడ్ క్యాండిడేట్స్ కు నియామక పత్రాలు ఇవ్వనున్నారు.



# కులగణనపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమీక్ష



మొదటి పేజీ తరువాయి

అధ్యయనం చేసింది. ఈ మూడింటిలోని అనుకూల, ప్రతికూల అంశాలతో పాటు తెలంగాణకు ఏ పాలసీ అన-ువైనదిగా ఉంటుందో మంత్రి ఆరా తీశారు. ఈ మూడు రాష్ట్రాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ఉత్తమమైన పాలసీని రూపొందించాలని ఆదేశించారు. కులగణనపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. కులగణనపై కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలోనూ, బీసీ డిక్లరేషన్‌లోనూ స్పష్టమైన హామీ ఇచ్చిందని, దానికి తగిన యాక్షన్ ప్లాన్‌పైనా స్పష్టమైన అవగాహన ఉన్నదని, అందులో భాగమే కొత్త బీసీ కమిషన్ ఏర్పాటుతో పాటు వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన చేసిన అధ్యయనం అని వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో పాటు కేబినెట్‌లో కూడా విధాన నిర్ణయం తీసుకున్నదని మంత్రి గుర్తుచేశారు. కర్ణాటకలో బీసీ కమిషన్ కులగణన సర్వే చేయగా, బీహార్‌లో సాధారణ పరిపాలన శాఖ చేసిందని, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ శాఖ చేసిందని తెలిపారు. అక్కడ అనుసరించిన విధానాలపైనా తెలంగాణ బీసీ కమిషన్ స్వయంగా అక్కడ పర్యటించి వివరాలను స్టడీ చేసిందన్నారు. అక్కడ డోర్ టూ డోర్ సర్వేలో పూర్తి స్థాయిలో జనాభా వివరాలను సేకరించినట్లు అధికారులు అందించిన వివరాలను మంత్రి ప్రస్తావించారు. ఈ మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీని తీసుకొని తెలంగాణలో అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు ఆగస్టు 1న వెలువరించిన తీర్పును సైతం అమలు చేయడానికి సుముఖంగా ఉన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ను ఖరారు చేయడానికి ఉపయోగపడేలా చేపట్టనున్న కులగణన సర్వే ఎస్సీ వర్గీకరణ అమలుకు కూడా ఉపయోగపడుతుందని, ఆ గణాంకాలను దీనికి కూడా వర్తింపజేయాలన్న ఆలోచన ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించిందని, ఇప్పటికి మూడు సమావేశాలు జరిగాయన్నారు.

కులగణన సర్వే నివేదికలో ఎస్సీ వర్గీకరణకు పనికొచ్చే వివరాలు కూడా ఉంటాయని, ఈ డాటాను విశ్లేషించడానికి సెస్ (సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్) సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కులగణనలో కులాలవారీ జనాభా లెక్కల ప్రక్రియ కీలకమైనది కావడంతో సమర్థవంతంగా నిర్వహించడంపైనా, తగిన శిక్షణ ఇవ్వడంపైనా, ప్రశ్నావళి రూపొందించడంపైనా కసరత్తు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. రె,డు మూడు రోజుల్లో ప్రభుత్వం వివిధ శాఖల అధికారులతో నిర్వహించే సమావేశంలో నిర్ణయం జరుగుతుందని పేర్కొన్నారు. కులగణన సర్వే, వివరాల సేకరణ, రూపొందించే నివేదిక పారదర్శకంగా ఉండడానికి ఏ విభాగంతో నిర్వహిస్తే బాగుంటుందనే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించినట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల్లో వేర్వేరు శాఖలతో కులగణన జరిగినందున తెలంగాణలో ఏ శాఖ/ విభాగం ద్వారా జరిపించాలనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న సమావేశంలో ఖరారు చేస్తుందన్నారు. జీఏడీ (సాధారణ పరిపాలన శాఖ), రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితరాలు తమ పరిశీలనలో ఉన్నాయన్నారు. ఒకసారి కులగణన ప్రారంభమైతే నెల రోజుల వ్యవధిలోనే కంప్లీట్ అయ్యేలా ప్రభుత్వం దిశానిర్దేశం చేస్తుందని, ఈ లక్ష్యం సాకారం కావడానికి సీనియర్ ఐఏఎస్ అధికారికి పర్యవేక్షణ బాధ్యతలను అప్పజెప్పనున్నట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, బీసీ కమిషనర్ బాల మాయాదేవి, లా సెక్రటరీ, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# 70వ జాతీయ చలనచిత్ర అవార్డు ప్రదానం చేసిన రాష్ట్రపతి



మొదటి పేజీ తరువాయి

అందుకున్న నటుడు మిథున్ చక్రవర్తిని అభినందించారు. చలనచిత్ర పరిశ్రమలో శ్రీ చక్రవర్తి చేసిన సేవలను అధ్యక్షుడు ముర్ము హైలైట్ చేసి ప్రశంసించారు. అవార్డు పొందిన చిత్రాలను రాష్ట్రపతి ప్రశంసించారు, ఈ చిత్రాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాచార, ప్రసార శాఖ మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదు-పాయాలు, సరళీకరణ అనే మూడంచెల విధానంతో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ జాతీయ చలనచిత్ర అవార్డులు చిత్రనిర్మాతల కృషిని, ప్రతిభను చాటుకుంటున్నాయని ఉద్ఘాటిస్తూ విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వాటాదారులందరి సమిష్టి కృషి భారతీయ సినిమా అద్భుతాన్ని సృష్టిస్తుందని ఆయన అన్నారు. మంగళవారం గౌరవించబడిన ఈ చలనచిత్రాలు మహమ్మారి సమయంలో ప్రారంభించబడ్డాయి మరియు మన సమాజం మరియు దేశం యొక్క స్థితిస్థాపకతను ప్రదర్శిస్తాయి. తొమ్మిది మంది తొలి దర్శకులు తమ సాహసోపేతమైన కథనాన్ని అందించినందుకు గుర్తింపు పొందారని మంత్రి హైలైట్ చేశారు. నేషనల్ క్రియేటర్స్ అవార్డ్ ఔరవను నొక్కిచెప్పిన ఆయన, మోడీ ప్రభుత్వం తన చారిత్రాత్మక మూడవ టర్మ్‌లో, ఈ సృష్టికర్త ఆర్థిక వ్యవస్థకు ఒక కోణాన్ని అందించడానికి కట్టుబడి ఉందని అన్నారు. సమాచార మరియు ప్రసారాల కార్యదర్శి సంజయ్ జాజు తన స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ, 2022 సంవత్సరానికి, మంత్రిత్వ శాఖకు ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 32 వేర్వేరు భాషల్లో 309 సినిమాలు మరియు నాన్-ఫీచర్ విభాగంలో 17 భాషల్లో 128 సినిమాలు వచ్చాయని తెలిపారు. వివిధ కార్యక్రమాల ద్వారా భారతీ-య సినిమాకు మద్దతు ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని, సినిమాటోగ్రాఫ్ చట్టానికి సవరణ చేయడం కీలకమైన దశలలో ఒకటి, ఇది ధృవీకరణ ప్రక్రియను ఆధునీకరించడంతోపాటు పైరసీని ఎదుర్కోవడంలో కూడా సహాయపడుతుంది. ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు మిథున్ చక్రవర్తి యొక్క కళాత్మక పరాక్రమాన్ని మాత్రమే కాకుండా చాలా మంది జీవితాల్లో మార్పు తెచ్చిన కరుణ మరియు అంకితభావం గల వ్యక్తిగా అతని శాశ్వత వారసత్వాన్ని కూడా గుర్తిస్తుంది. నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లోని ఇతర విభాగాలలో, కన్నడ చిత్రం కాంతారాలో అత్యుత్తమ నటనకు రిషబ్ శెట్టి ఉత్తమ నటుడి అవార్డును అందుకోగా, తమిళ చిత్రం తిరుచిత్రంబలం కోసం నిత్యా మీనన్ మరియు గుజరాతీ చిత్రం కచ్ ఎక్స్‌ప్రెస్‌కు మానసి పరేఖ్‌కు ఉత్తమ నటి అవార్డు లభించింది. ఫిల్మ్ క్రిటిక్ దీపక్ దువా గోల్డెన్ లోటస్ అవార్డుతో సత్కరించబడ్డారు, కిషోర్ కుమార్: ది అల్టిమేట్ బయోగ్రఫీ కోసం బెస్ట్ బుక్ ఆన్ సినిమా కేటగిరీ కింద అనిరుధ భట్టాచార్జీ మరియు పార్థివ్ ధర్ గోల్డెన్ కమలాన్ని అందుకున్నారు. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా మలయాళ చిత్రం ఆట్టమ్‌కు లభించగా, అయేనా ఉత్తమ నాన్-ఫీచర్ ఫిల్మ్‌గా గుర్తింపు పొందింది. సూరజ్ బర్జాత్యా తన ఉంచై చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సత్కరించారు. ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో, గుల్‌మోహర్ ఉత్తమ హిందీ చిత్రం అవార్డును అందుకోగా, నాన్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో హర్యాన్వీ చిత్రం ఫౌజా ఉత్తమ సాహిత్య అవార్డును అందుకుంది. ప్రముఖ నటుడు మనోజ్ బాజ్‌పేయి హిందీ చిత్రం గుల్‌మోహర్‌కు 'ప్రత్యేక ప్రస్తావన' పొందగా, చిత్రనిర్మాత కరణ్ జోహార్ ప్రత్యేక ప్రస్తావన అందుకున్నారు. 'బ్రహ్మాస్త్ర పార్ట్-1' చిత్రానికి గాను ఏవీజీసీలో ఉత్తమ చిత్రం అవార్డు. సంగీత విభాగంలో అరిజిత్ సింగ్ ఉత్తమ నేపథ్య గాయకుడిగా, బాంబే జయశ్రీకి ఉత్తమ నేపథ్య గాయనిగా అవార్డు లభించింది. పొన్నియన్ సెల్వన్ పార్ట్ I, కేజీఎఫ్ 2, బ్రహ్మాస్త్రా, అపరాజితో, ఈముతి పుతి, కబేరి అంతర్ధన్, దమన్, మరియు బాఫీ డి ధీ వంటి ఇతర ప్రముఖ చిత్రాలు కూడా వారి సహకారానికి గుర్తింపు పొందాయి.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక కఠిన చర్యలే



మొదటి పేజీ తరువాయి

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారథి వాహన్ పోర్టల్ లో తెలంగాణ రాష్ట్రం కూడా భాగస్వామి అయిందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.28ను విడుదల చేసిందని అన్నారు. ఇందులో భాగంగా 12 నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాలను కంప్యూటరైజ్డ్ చేస్తామని తెలిపారు. ప్రైవేటు వాహనాల వాలంటరీ స్క్రాపింగ్ పాలసీలో భాగంగా కొత్త వాహనాలు కొనుగోలు చేసేందుకు ట్యాక్స్ మినహాయింపును ఇస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల కేటాయింపు పారదర్శకంగా జరిగందుకు గాను 37 ఆటోమెటిక్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఉన్నత స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా వాహదారులకు డ్రైవింగ్ పట్ల, డ్రైవింగ్ రూల్స్ పట్ల అవగాహన కల్పించనున్నట్లుగా పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై రోడ్ సేఫ్టీపై సైనింగ్ బోర్డులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపిన 8 వేల మంది డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేశారని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నళ్లపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేతే కఠిన చర్యలు ఉండలా నిబంధనలు అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# బతుకమ్మ సందర్భంగా ప్రజల్లోకి మంత్రి సీతక్క గొప్ప సందేశం



మొదటి పేజీ తరువాయి

తీసుకెళుతున్నారు. గతంలో మాదిరిగా కృత్రిమంగా కాకుండా బతుకమ్మ పండుగ సహజత్వాన్ని పునరుద్ధరిస్తూ చెరువుల ప్రధాన్యతను, వాటిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని మంత్రి సీతక్క వివరిస్తున్నారు. చిన్నా, పెద్దా, హోదా అంతస్తు అన్న తేడా లేకుండా మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే, అధికార కార్యక్రమాల్లో పాల్గొంటూనే, అధికారులతో సమీక్షలు చేపడుతూనే వీలైనన్ని చోట్ల బతుకమ్మ వేడుకలకు హాజరవుతున్నారు. మహిళలతో కలసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతున్నారు. దీంతో పాటు చెరువులు, జలశయాల ప్రధాన్యతను, వాటి పరిరక్షణ సందేశాన్ని ఒక యజ్ఞంలా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు, చెరువులకు ఉన్న బంధాన్ని వివరిస్తూ చెరువులు లేకపోతే మనం లేము అన్న సందేశాన్ని వినిపిస్తున్నారు. చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అందుకే చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని పిలుపునిస్తున్నారు. తెలంగాణ అంటేనే చెరువులు తెలంగాణ జీవన రేఖ చెరువులు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉంది. మన మనుగడ చెరువులతో ముడి పడి ఉందనే సందేశాన్ని ప్రజలకు చేరవేస్తున్నారు. చెరువులకు ఆడ బిడ్డలంతా ధన్యవాదాలు తెలిపే పండుగ బతుకమ్మ కాబట్టి చెరువులను రక్షించుకుందాం అని బతుకమ్మ వేదికగా ప్రజలకు అవగాహన సీతక్క కల్పిస్తున్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు అంగీకరించిన ఏఈవోలు

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): డిజిటల్ క్రాప్ సర్వే చేసేందుకు ఏఈవోలు అంగీకరించారు. ఈ మేరకు ఉద్యోగుల జేఏసీ మంగళవారం వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో చర్చలు జరపగా ఏఈవోల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో డిజిటల్ క్రాప్ సర్వేకు ఏఈవోలు అంగీకరించారు. రేపటి నుంచే సర్వే ప్రారంభించాలని, సర్వేలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని కార్యదర్శి హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు వెల్లడించారు. కేంద్ర పథకం డిజిటల్ క్రాప్ సర్వేను చేయబోమని, ఈ కార్యక్రమంతో తమకు పనిభారం ఎక్కువవుతున్నదని ఏఈవోలు సర్వేను బహిష్కరించారు. దీంతో ఉద్యోగుల జేఏసీ కల్పించుకొని ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, నాయకుడు రామకృష్ణ, ఏవో అసోసియేషన్ నేతలు వైద్యనాథం, శశిధర్‌రెడ్డి, ఏఈవో అసోసియేషన్ నేతలు శ్రావణ్‌కుమార్, సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై 10వేల మహిళలతో బతుకమ్మ ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. వివిధశాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గురువారం సాయంత్రం 4 గంటల నుంచి సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకుంటారన్నారు. వేలాది మంది కళాకారులు కళారూపాలతో ర్యాలీగా వస్తారన్నారు. ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్కుల నుంచి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడంతో పాటు పలు జంక్షన్లను విద్యుద్దీపాలతో అలంకరించినట్లు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బండ్ వద్ద ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లోని బతుకమ్మ ఘాట్‌తో పాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్‌ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల మధ్య ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని చెప్పారు. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీశాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎవరికీ పట్టని వలస కార్మికులు

'ఎక్కడ జీవితం వుందో అక్కడికే మరణించడానికి వెడతారు వాళ్ళు ఇక్కడికి వాళ్ళు, తిరిగి వాళ్ళ మృత శరీరాలను మాత్రమే మోసుకు వస్తారు' గుల్జార్ ఈ ప్రపంచం రెండుగా చీలిపోయి ఉందన్న విషయం, మునుపెన్నటి కన్నా ఎక్కువగా అందరికీ అర్థం అయింది. సుమారు రెండేళ్ళకు పైగా ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ పాండమిక్ ప్రబలిన సమయంలోనే లక్షలాది మంది వలస కూలీలు, నెత్తిన మూటలతో, ఆకలి దప్పులకు అలమటిస్తూ, వందల మైళ్ళు పగిలి, నెత్తురోడుతున్న పాదాలతో నడిచి వెడుతున్న దృశ్యాలను, ఇల్లు చేరకనే మరణించిన వాళ్ళని, రైలు పట్టాలపై, రోడ్లపై దిక్కులేని శవాలైన వాళ్ళని, రోడ్లపైనే ప్రసవించిన స్త్రీలను, వాళ్ళ వెంటే నడిచి, నడచి అలసిపోయిన చిన్నిచిన్ని పాదాల పసిపిల్లను మనం చూశాం. వలస కూలీలు కాక, మిగిలిన ఆ సగం ప్రపంచ జనాభాలో, ఏ కొద్ది మందో తప్ప, ఎంత నిర్ధయుగా, క్రూరంగా సాటి మనుషుల పట్ల ప్రవర్తించగలరో కూడా ప్రపంచం చూసింది. జీవితం ఎక్కడుందో అక్కడికే మరణించడానికి వెడుతున్న వాళ్ళు ఎవరు? ఎందుకలా వెడుతున్నారు? వాళ్ళున్న చోట వాళ్ళకి మరణం తప్ప జీవితం లేకుండా ఎందుకు పోయింది? నిజానికి మానవజాతి పరిణామక్రమంలో అనేక వలసలు జరిగాయి. తమ ఉనికిని, జీవితాన్ని నిలబెట్టుకోవడం కోసం, అంతకన్నా మెరుగైన జీవితాలను ఆశించి జరిగిన ఆ వలసలు చారిత్రకంగా అనివార్యమైనవి. కానీ, ఇంతటి మానవ వికాసం తరువాత, ఇన్నెన్ని నాగరికతల తరువాత, ఒక మనిషికి తాను పుట్టిన చోటే ఎందుకు సుఖంగా, గౌరవప్రదంగా జీవించగల అవకాశం లేకుండాపోయింది? సంపదల సృష్టికారకులైన శ్రామికులకు, వాటి మీద హక్కు మాట అటుంచి, కనీసం తినేందుకు తిండి, ఉండెందుకు నీడ కూడా లేని స్థితి, ఆ సంపదల అసమ పంపిణీ, సామాజిక అసమానతలు, సామాజిక న్యాయం కొరవడటం కారణంగానే, ఉన్న చోట జీవిక లేక బతుకుతెరువు కోసం కోట్లాది మంది దాదాపు ప్రపంచ జనాభాలో సగం మంది తాము పుట్టిన గ్రామాలను, నగరాలను, దేశాలను వదలి వలసపోతున్నారు.

వలసలు అని వేటిని అంటాం?

వాళ్లు పుట్టిన, సాధారణంగా నివసించే నివాస ప్రాంతాలను వదిలి ఒకే దేశం లోపల, ఇతర ప్రాంతాలకు వెళ్లడం లేదా అంతర్జాతీయ సరిహద్దుల్ని దాటి వేరు దేశాలలో నివాసాలు నేర్పరచుకోవడం, తమని తాము రీలొకేట్ చేసుకోవడం దీన్ని వలసగా ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ మైగ్రేషన్ నిర్వచిస్తున్నది. ఈ వలసలను అంతర్గత వలసలు, ఎక్స్‌టర్నల్ మైగ్రేషన్ లేదా ఒక దేశం నుండి మరో దేశానికి అంతర్జాతీయంగా వలసపోవడం, స్వచ్ఛంద వలసలు, తాత్కాలిక వలసలు, రివర్స్ మైగ్రేషన్ ఇలా ఉంటాయని అనుకోవచ్చు. ప్రపంచం అంతటా అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసం కారణంగా బలవంతపు వలసలు, నిర్వాసితులు కావడం జరుగుతూ వుంది. వలసపోవడం అంటే తామున్న భౌగోళిక ప్రాంతాన్ని వదలడమే కాకుండా తమ బంధు మిత్రులని, చివరికి తమ జ్ఞాపకాలని, సంస్కృతిని, జీవన విధానాన్ని, చివరకు ఆహారపు అలవాట్లను సైతం వదులుకోవాల్సి వస్తుంది. పేదరికం, ఉన్న చోట ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, పంట నష్టాలు, నిరంతరం ఎదుర్కొంటున్న కరువు కాటకాలు మొదలైనవి వలసలకు కారణాలు. ఇదే కాకుండా మంచి ఉద్యోగాలు, అధిక జీతాలు, అవకాశాలు, మెరుగైన జీవన పరిస్థితులు ఇవి కూడా వేరు వేరు ప్రాంతాలకి వలస వెళ్లడానికి కారణం అవుతాయి. రాజకీయ కారణాలు, అంతర్గత కలహాలు కూడా వలసలకు కారణం. ఆయా ప్రాంతా ల్లోనూ, ఆయా దేశాల్లోనూ ఉండడం వల్ల, తమ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని భావించినప్పుడు, అక్కడి నుంచి జనం వ్యక్తులుగాను, సమూహంగాను వలస పోవల్సి వస్తుంది. పాపులేషన్ డివిజన్ ఆఫ్ ద యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ ఎఫైర్స్ (యు.ఎన్.డి.ఇ.ఎస్.ఎ) ప్రకారం 2020 జులై 1 నాటికి ప్రపంచ వ్యాప్తంగా, అంతర్గతంగా జరుగుతున్న వలసల జనాభా 281 మిలియన్లు. ఐఎల్ఒ రిపోర్టు ప్రకారం ఇలా వలస వెళుతున్న జనాభాలో 42% మంది అంటే 164 మిలియన్ల వలస మహిళా కార్మికులున్నారు. 2020 పాపులేషన్ డివిజన్ రూపొందించిన 2020 నివేదిక ప్రకారం వలస వెళుతున్న ప్రతి నలుగురిలో ముగ్గురి వయసు 20 నుండి 64 సంవత్సరాలు మధ్య ఉంది. 41 మిలియన్ల మంది అంతర్జాతీయ వలసల ప్రజల వయసు సుమారు 20 ఏళ్లు. అంతర్జాతీయంగా వలసవెళ్తున్న వారిలో ప్రపంచ వ్యాప్తంగా సగానికి సగం మంది ఆసియా దేశాల నుంచి అంటే భారత దేశం, చైనా ఇంకా సౌత్ ఏషియా దేశాలైన అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వెళ్ళినవారు ఉన్నారు. ఆ తరువాత మెక్సికో దేశం నుంచి వలస వెళుతున్నటువంటి వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉంది. వలసల గురించి భారత ప్రభుత్వం2020 -21 నివేదికను ప్రకటించింది. వలసలు తాత్కాలికంగా, దీర్ఘకాలం, శాశ్వతంగా జరిగేవిగా ఉంటాయని అది అంటుంది. వలస కార్మికులతో పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ 2017న విడుదల చేసిన ఒక నివేదికలో ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది మన దేశంలో అంతర్గత వలస వెళుతున్నట్టుగా పేర్కొంది. వ్యవసాయపు పనులులేని కాలంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడ పనిచేసి, తిరిగి తమ గ్రామాలకు వెళ్లే వాళ్ళ సంఖ్య మన దేశంలో ఎక్కువగానే ఉంటుంది. మన దేశంలో వలసలు వెళుతున్నటువంటి వాళ్ళలో పురుషులు, స్త్రీల మధ్య మరీ అంత వ్యత్యాసం ఏమీ లేదు. ప్రపంచ వ్యాప్తంగా పనిలో ఉన్న మహిళల్లో 63.5% వలస వచ్చిన మహిళలే ఉన్నారు శ్రామిక శక్తిలో. ఈ వలస కార్మికుల్లోనూ 74% మంది సేవా రంగంలోనూ, డొమెస్టిక్ వర్కర్స్‌గా ఇళ్ల పని చేయడంలోను, ఆరోగ్య సేవలు అందించడం, ఆర్థిక రంగంలో, వైజ్ఞానిక, విద్య, ప్రభుత్వపర ఉద్యోగాల్లోనూ కూడా ఉన్నారు. అలాగే, పురుష కార్మికుల కన్నా, మహిళలను పనిలోకి తీసుకోవడానికి కారణం వాళ్ళు తక్కువ వేతనాలకే పని చేయడానికి సిద్ధపడటం. అంటే, చవకగా, శ్రమ దోపిడీ చేసేందుకు ఎక్కువ వెసులుబాటుగా వీళ్ళు ఉండటం. కాగా వలస వెళుతున్న మహిళా కార్మికుల్లో ఎక్కువ మంది అన్‌స్కిల్డ్ లేబర్‌గా, గృహ కార్మికులుగా, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. ఇలా వస్తున్నటువంటి మహిళల ఎడల హక్కుల ఉల్లంఘన, ఆర్థిక, లైంగిక దోపిడీ సర్వసాధారణం.

# అమ్మవారి నిమర్జన మహోత్సవ సంబరాలకై డిజే అనుమతి

## ఎమ్మెల్యే టీ.ఎం.ఆర్



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో దసరా పండగ ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవాలయంలో అమ్మవారి దుర్గామాత విగ్రహం ప్రతిష్టించడం జరిగింది.ప్రత్యేక పూజల నవరాత్రుల అనంతరం అమ్మవారి నిమర్జన ఊరేగింపు కార్యక్రమనీ ఆట పాటలతో గ్రామప్రజలు భక్తులు సంబరాలు జరుపుకొనుటకై, భవాని మాత భక్తులు స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో డి.జె సౌండ్ బాక్సస్ కొరకు అనుమతి కోరగా పోలీస్ వారు నిరాకరించారు. దీంతో సోమవారం అల్వాల్ గ్రామ భక్తులు స్థానిక ఎంఎల్ఏ మేఘ రెడ్డి నీ కలిసి అనుమతి కోరారు. క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి నిమర్జనం ఊరేగింపు కార్యక్రమం నాడు రాత్రి 10 గంటల వరకు సింగల్ పిన్ డిజె బాక్స్ తో సంబరాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అశ్విని రాధా, అల్వాల్ గ్రామ బీజేపీ ముఖ్య నాయకుడు (భవాని స్వామి ) రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





పాలకవీడు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): పాలకీడు మండల కేంద్రాన్ని మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసి రికార్డులఖ్ని పరిశీలన చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ నీ నియమించేందుకు చర్యలు తీసుకుంటాని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 బోనస్ ఇచ్చేందుకు ప్రణాళిక రంగం సిద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా మండలం మాజీ ఎంపిపి గోపాల్ నాయక్ జగ్గయ్యపేట నుండి విష్ణు పురం కింద వెళ్లే రైల్వే లైన్ క్రింద నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని, గ్రామాలలో అర్హులైన పెదలకి స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు మంజూరు చేయించాలని వినతి పత్రం అందించారు ఆయన వెంట హుజుర్నగర్ ఆర్డివో శ్రీనివాసులు, మండల ఏమార్వో కమలాకర్, ఎంపిడివో లక్ష్మి, ఎంఈవో కాటయ్య వివిధ కార్యాలయాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపాలి: కుతుబ్




వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై అధికారులు ఉక్కు పాదం మోపాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్, అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి ఆఫీస్ లో విలేకరులతో మాట్లాడారు. గంజాయి, కొకైన్, నల్ల మందు, ఫెరాయిన్ తదితర మాదకద్రగ్యాలకు యువత విద్యార్థులు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వనపర్తి పట్టణంలో గతంలో గంజాయి పట్టుబడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. వీటివల్ల అనర్థాలను యువత విద్యార్థుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పేరెంట్స్, యువజన, విద్యార్థి సంఘాల ద్వారా యువతలో చైతన్యం కలిగించాలన్నారు. జిల్లా కేంద్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు అన్మగాళ్ల రమణ, విష్ణు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారెందుల సచిన్ మృతి బాధాకరం


## ♦ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడి నాగజ్యోతి



ములుగు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): జగ్గన్నపేట గ్రామపంచాయతీ పరిధి గుంటూరు పల్లి గ్రామానికి చెందిన పారెందుల బాలరాజు కుమారుడు పారెందుల సచిన్ (21) డెంగ్యూ జ్వరంతో మృతిచెందగా నివాళి అర్పించిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి, ఈరోజు ఉదయం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు వారి మరణం కుటుంబానికి తీరని లోటు అని భావోద్వేగానికి గురై వారి ఏ పరిస్థితిలోనైనా వారు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. నివాళులర్పించిన వారిలో ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సానికొమ్ము అది రెడ్డి, ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గట్టు మహేందర్, కార్ యూనియన్ అధ్యక్షులు సంజీవ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

## జిల్లా కలెక్టర్ అద్వై త్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి బతుకమ్మ పండగ ఏర్పాట్లపై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని ఆడపడుచులందరూ, మహిళా ఉద్యోగులు ఈ పండుగలో పాల్గొనాలని తెలిపారు. రేపు మధ్యాహ్న 3.30 నిమిషాలకు కలెక్టరేట్



ఆవరణంలో బతుకమ్మ పండుగను నిర్వహించడం జరుగుతుందని అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మహిళలు,ఆడపిల్లల సంరక్షణ కోసం పదవ తారీకు నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. (విహెచ్ఎన్) విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత విభాగాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో నర్మద, బి డబ్ల్యు ఓ వరలక్ష్మి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే



దేవరకద్ర, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం కొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎం.యశ్వంత్ రెడ్డి కి నిమ్స్ ఆస్పత్రిలో బ్యాక్ పెయిన్ సంబంధించిన శస్త్ర చికిత్స కోసం సీఎం సహాయ నిధి ద్వారా 2.50 లక్షలు రూపాయల ఎల్ఓసి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింతలో బిజెపి సంబరాలు



ఆత్మకూర్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): హర్యాన రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మూడవసారి హ్యాట్రిక్ అధికారం చేపడుతున్న సందర్భంగా మంగళవారం రోజు అమరచింత బిజెపి నగరశాఖ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు క్యామ భాస్కర్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లో కూడా బిజెపికి ఒంటరిగా పోటీ చేసి అత్యధిక సీట్లు సంపాదించడం జరిగిందని ఇక తెలంగాణలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణలో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో అమరచింత మండల పట్టణ బిజెపి శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



ఆత్మకూర్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆత్మకూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఇట్టి సమాచారాన్ని స్థానిక జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు తెలియజేశారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేశారు.

# పోలీసుల ఆధ్వర్యంలో గ్రామసభ




తాడ్వాయి : మండలంలోని కామారం(పీటీ) గ్రామంలో మంగళవారం తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రజలతో నేరుగా గ్రామసభలు కలిసి వారి సమస్యలు తెలుసుకుని అక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి గ్రామ సభ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా సహాయ సహకారాలు అండగా ఉంటాయన్నారు. మిగతా శాఖల ద్వారా ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య వెంటనే పరిష్కరించే అన్నట్టు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు, మత్తు మద్యపానాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి పనిచేసి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సాంబయ్య సివిల్స్ఆర్పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని అన్నారు. ప పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని తెలిపారు.

బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని, బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి

### - మృతదేహానికి నివాళులు అర్పించిన దనసరి సూర్య

ములుగు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం అబ్బాపురం గ్రామానికి చెందిన సాయబోయిన సాంబయ్య పాముకాటుతో మృతిచెందడం జరిగింది ములుగు ఏరియా హాస్పిటల్ లో వారి మృతదేహానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని దనసరి సూర్య హామీ ఇచ్చారు. వారి మృతి పట్ల తీవ్ర ఆవేదనతో వారి కుటుంబానికి నేను ఎప్పటికీ అందుబాటులో ఉంటూ వారికి సహాయం చేస్తానని చెప్పారు అలాగే ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ధనసరి సూర్యతో పాటు ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవిచందర్ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ



పాధ్యక్షుడు జైపాల్ రెడ్డి అబ్బాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బిక్షపతి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు మరియు మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారిదేవానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చెపుతారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్

ములుగు జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్) తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టిఎన్జీఓఎస్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.





తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ పండుగలో కనబడుతున్నాయి. బతుకమ్మ అంటే ఒక శక్తి. శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాము. ప్రతిరోజూ మహిళలకు ఒక పండుగ రోజు కావాలి. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర సంపత్ రావ్, జిల్లా కల్లెక్టరేట్ ఎఓ. రాజుకుమార్, ములుగు తాసిల్దారు విజయ్ భాస్కర్, డి డబ్ల్యు ఓ శిరీష, టిఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు





### - ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం
### - అన్న ప్రసాద వితరణ చేసిన డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్

పరకాల, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు లక్ష్మి మాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక పూజల అనంతరం,డాక్టర్ పోతానీ రాజేశ్వర ప్రసాద్, నేటి అన్నదాతలు బోయిని పోషాలు,నడిపెల్లి సంపత్ రావు దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ (అన్నదానం) చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్,నాగెల్లి రంజిత్,ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, కంచం రవితేజ, సత్యం, పింటు, దాసరి సాయి, రాకేష్, వరప్రసాద్ ,శివప్రసాద్,మనోహర్,పప్పులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్త్రీనిధి సహకార సమాఖ్యలో స్త్రీ నిధి బహుజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించి స్త్రీ నిధి ప్రధాన కార్యాలయంను సందర్శించి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ సంస్థ ఎండిని విద్యాసాగర్ రెడ్డిని ఆరా తీశారు. బీసీ ఉద్యోగుల పట్ల వివక్షతను చూపడాన్ని ఆయన ప్రశ్నించారు. అగ్ర వర్ణ కులాల వారికి అత్యంత పారితోషకం తో పాటు ప్రమోషన్స్ కూడా వారికే ఉండడాన్ని మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంస్థలో పనిచేసే బీసీ ఎస్సీ అణగారిన వర్గాలను వివక్షతను చూపించడం మంచిది కాదని హితో చేశారు, అలాగే అక్రమంగా తొలగించిన సిబ్బందిని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి సమస్యలన్నీ కూడా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్తానని అక్రమంగా తీసివేసిన వారిని ఉద్యోగాల్లో వెంటనే నియమించాలని శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. శ్రీనిధి సంస్థలో ఉన్న ఉద్యోగులు అందరితో సమావేశం ఏర్పాటు



చేసి ఉద్యోగస్తుల సమస్యలన్నీ కూడా పరిష్కరించి సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు.

# బతుకమ్మ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే





పరకాల, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): సద్దుల బతుకమ్మ నిమజ్జనం కార్యాక్రమంలో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల సంత సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసే దామెర చెరువు స్థలాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ముఖ్యంగా పిల్లలను చెరువులవద్దకు అనుమతించవద్దని నిమజ్జనం ప్రదేశంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం





గరిడేపల్లి, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై చలిగంటి నరేష్ మంగళవారం గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. కనకదుర్గ అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురం అంజన్ రెడ్డి, కేతిరెడ్డి నర్సిరెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, అంబటి బాల్ రెడ్డి, కందుల వెంకటరెడ్డి, బారెడ్డి సైదిరెడ్డి, అనంతు వీరబాబు, అంబటి సంజీవరెడ్డి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మహిళల ఆర్థికాభివృద్ధికే మహిళాశక్తి కాంటీన్లు

### శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు.మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కాంటీన్లలో వివిధ రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు నాణ్యతకు మారుపేరుగా మహిళా శక్తి క్యాంటీన్‌లు ఉండనున్నట్లు తెలిపారు. కాంటీన్లులో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు రుచి చూసిన వారు ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డిఆర్డిఓ అవినాష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ఫోన్లను బాధితులకు అప్పజెప్పిన ఎస్సై

ఆత్మకూర్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వివిధ కారణాల చేత తమ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు ఆత్మకూర్ ఎస్సై నరేందర్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేశారు. వీరరాఘపురం గ్రామానికి చెందిన చిన్న పాగా రవికుమార్ ఆత్మకూరు పట్టణానికి చెందిన సాయికుమార్ మోట్లంపల్లి గ్రామానికి చెందిన రాములు ఈ ముగ్గురు వివిధ కారణాల చేత తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూర్ ఎస్సై నరేందర్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి మంగళవారం రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న, లేదా ఎవరైనా దొంగిలించిన, వెంటనే




సి. ఈ.ఐ.ఆర్.పోర్టల్ లో తమ యొక్క ఫోన్ వివరాలను నమోదు చేయవలసిందిగా ఆయన తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు..!


హైదరాబాద్ :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు పెద్ద పీట వేస్తుంది. ఇప్పటికే డిజిటల్ కార్డుల్లో ఇంటి యజమానిగా మహిళనే చేర్చుతుంది. రిజర్వేషన్లలో కూడా మహిళల కు ప్రాధాన్యత కల్పిస్తుంది.తాజాగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కసరత్తులు ముమ్మరం చేసింది ప్రభుత్వం. ఇవాళ మంత్రుల ఆధ్వర్యంలో కీలక చర్చలు జరిగాయి.డీపీఆర్ సిద్ధం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చించారు. మొదటి




విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాలకు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**
**- నవంబర్ 6 లోపు ఓటర్ నమోదు గడువు**
**- ఓటర్ దరఖాస్తు గడువుపై విస్తృత ప్రచారం నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ**






మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ – నిజామాబాద్– అదిలాబాద్– కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్– ఖమ్మం – నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు నరసింహా రావు, అలివేలు, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదివేల రూపాయలు ఆర్థిక సాయం



పాలకవీడు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామానికి చెందిన కొత్తూరి రామకృష్ణ కరెంటు పని చేసుకుంటూ జీవనం సాగించేవారు కాలుకి ఇన్ఫెక్షన్ కావడం వల్ల పేదరికంలో ఇబ్బంది పడుతున్నారు ఇంట్లో కూరగాయలకి వెళ్ళని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబానికి గ్రామ సహకారంతో మరియు మజీద్ కమిటీ సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ పీర్ సాహెబ్, సందీప్ కుమార్, నజీర్, కోటిరెడ్డి, నాగుల్ మీరా,సివిల్ ఇంజనీర్ రమేష్, వీరబాబు లైన్మెన్ సైదారాజు, సైదారావు, మైబెల్లీ, తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రోడ్డు పనులు ప్రారంభం





**- ప్రారంభోత్సవానికి విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు**
**- మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్**

పాలకవీడు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కొత్త తండా గ్రామంలో మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో కొత్త తండా గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జ్యోతి ఉమా మైనారిటీ నాయకుడు బాల సైదా అల్లావుద్దీన్ యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ శేషు మరియు చంటి మల్లేష్ సీనియర్ నాయకుడు కోటయ్య కృష్ణ జాను శంకర్ రామారావు తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఆత్మకూర్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్ స్థానిక అల్లిపూర్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా, అర్ధరాత్రి సమయంలో నర్వ మండల కేంద్రంలోని, బెక్కరపల్లి పెద్దకడుమూరు గ్రామాలకు, అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నైట్ పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ శాఖ సిబ్బంది పట్టుకొని నర్వ ఎస్సై కురుమయ్య కేసు నమోదు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని కానీ ఇసుక గాని అక్రమంగా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# భద్రకాళి బండ్ పై ఎమ్మెల్యే నాయిని





**- వాకర్స్ తో కలిసి బండ్ మొత్తం పరిశీలించిన ఎమ్మెల్యే**
**- నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలనీ అధికారులకు ఆదేశాలు**

హన్మకొండ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట భద్రకాళీ బండ్ పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు ఉదయం వేళ వాకర్స్ తో కలిసి భద్రకాళి బండ్ ఆవరణ మొత్తం పరిశీలించారు. బొంది వాగు నాలా డైవర్షన్ పై ప్రత్యామ్నాయ మార్గం చేయాలనీ తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామాని చెరువులను అక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ప్రజలపై కూడా ఉన్నదని తెలిపారు. భద్రకాళి బండ్ సుందరికారణ పనులు వేగవంతం చేయాలని, భద్రకాళి చెరువు పరిసరా ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క తక్షణమే అధికారులు అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు బతుకమ్మ పండుగ సమీపించిన వేళ భక్తుల గెటటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. వాకర్స్ తో సరదాగా ముచ్చటించారు.

అనంతరం 31 వ డివిజన్ కనక దుర్గా కాలనీలోని కనక దుర్గ దేవాలయం అభివృద్ధి లో భాగంగా రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్ మరియు స్థానిక కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన

**- సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్**
**- హయ్యర్ పెన్షన్ సమస్యలపై ఎస్డబ్ల్యూఎఫ్ ధర్నా**
**- ఆర్పీఎఫ్ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తాం: కమిషనర్**




హైదరాబాద్: పోరాటాలతోనే హక్కులు సిద్ధిస్తాయని సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్ అన్నారు. ఆర్టీసీ ఉభయ రాష్ట్రాల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద హయ్యర్ పెన్షన్ సమస్యలపై నిర్వహించిన ధర్నానుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని హయ్యర్ పెన్షనర్లకు సంబంధించిన 17 సమస్యలపై రీజినల్ ప్రావిడెంట్ ఫండ్(ఆర్పీఎఫ్) కమిషనర్‌తో ఎస్డబ్ల్యూఎఫ్ ప్రతినిధి బృందం చర్చించిందని తెలిపారు. కమిషనర్ స్థాయిలోని 11 సమస్యలను త్వరలో పరిష్కరిస్తామనీ, సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్(సీపీఎఫ్) కమిషనర్ పరిధిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ అధికారులు ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అంతకు ముందు ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ హయ్యర్ పెన్షనర్ డిమాండ్ నోటీసుల జాప్యాన్ని నివారించాలనీ, లెక్కింపు ప్రక్రియను 60 నెలల సగటు కాకుండా ప్రాఫిట్ బేసిక్‌తో లెక్కించి కార్మికులకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో రిజెక్ట్ చేసిన 16 వేల మంది పెన్షన్ సొమ్మును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హయ్యర్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు 1.12 లక్షల మంది ఉంటే, తెలంగాణ ఆర్టీసీలో 48 వేలు, ఏపీ ఆర్టీసీలో 50 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సగటు పెన్షన్ లెక్కింపుతో పాటు కేవైసీ లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆర్టీసీ పీఎఫ్‌కు బకాయి పడ్డ రూ.1800 కోట్లను వెంటనే చెల్లించాలని యాజమాన్యానికి సూచించారు. ఆర్టీసీ కార్మికుల పెన్షన్ సమస్యలపై ఇతర కార్మిక సంఘాలు ఎందుకు మౌనంగా ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అయ్యపు రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల హయ్యర్ పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి పి.రవిందర్‌రెడ్డి, ఏపీ ఎస్డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి కొట్టు సుబ్రమణ్యం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు జిఆర్.రెడ్డి, సుధాకర్, ప్రకాష్, ఉపాధ్యక్షులు కె.బిక్షపతి గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ రైళ్ల వ్యవస్థ నిర్వీర్యం

**- రైళ్ల సంఖ్యను పెంచడంతోపాటు సమయపాలనకు చర్యలు తీసుకోవాలి**
**- కేంద్రమంత్రికి సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ బహిరంగ లేఖ**




సిటీ: హైదరాబాద్ నగరంలో సామాన్య ప్రజలకు అత్యంత అందుబాటులో, చౌకగా ప్రయాణించగలిగే ఎంఎంటీఎస్ రైళ్లు ప్రజలకు దూరవుతున్నాయని, రైళ్ల సంఖ్య తగ్గిపోతోందని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఎంఎంటీఎస్ రైళ్లు సమయపాలన పాటించడం లేవని, మరమ్మతుల పేరుతో రైళ్లు నిరంతరం రద్దవుతుండటంతో ఎంఎంటీఎస్ పట్ల ప్రయాణీకులు, ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు.

ఎంఎంటీఎస్ ఫేజ్–3కి సంబంధించిన 4 రూట్లలో రోజుకు ఒక రెండు రైళ్లు మాత్రమే నడుస్తున్నాయన్నారు. ఫలక్‌నుమా–లింగంపల్లి మార్గాల్లో సైతం రోజుకు రెండు రైళ్లు మాత్రమే నడుపుతున్నారన్నారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌కు గ్రీన్ సిగల్ ఇవ్వకపోవటంతో ఎంఎంటీఎస్ రైళ్లు స్టేషన్ బయట చాలా సేపు ఆగాల్సి వస్తోందని, దాంతో ఎంఎంటీఎస్ చాలా ఆలస్యంగా గమ్యం చేరుతున్నాయని తెలిపారు. ఎంఎంటీఎస్ మొదటి దశ రూట్లలో ప్రతిరోజూ లక్ష 80 వేల మంది ప్రయాణించేవారని, రెండో దశ రూట్లతో కలుపుకొని ప్రతిరోజూ 5 లక్షలకు పైగా ప్రయాణించగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రస్తుతం రోజుకు 40 వేల మంది మాత్రమే ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ రైళ్ల నిర్వహణలో తీవ్ర వైఫల్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రెండో దశ అభివృద్ధి కోసం రూ.900 కోట్లు ఖర్చుపెట్టినా ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను త్వరలో ప్రారంభించ బోతున్నారని, 25 రైళు అదే స్టేషన్ నుంచి ప్రారంభమై అక్కడికే చేరనున్నాయని లేఖలో వివరించారు. చర్లపల్లి స్టేషన్ నుంచి ఎంఎంటీఎస్ రైళ్లను సరిపడా వేయడంతోపాటు రెగ్యులర్‌గా నడిపించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను పెంచాలని, రెండో దశలో నిర్మించిన రూట్లన్నింటిలో తగినన్ని రైళ్లు నడపాలని పేర్కొన్నారు. రైళ్ల సమయపాలన పాటించాలని, మరమ్మతుల పేరుతో నిరంతరం రైళ్లను రద్దు చేయడం ఆపాలని రైల్వే అధికారులను ఎన్నిసార్లు కోరినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి ఎంఎంటీఎస్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## బొగ్గులకుంట జలమండలి పరిధిలో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రారంభం..

సుల్తాన్ బజార్: బొగ్గులకుంట జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ పరిధిలోని సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించామని డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం దిలీప్ కుమార్, సుల్తాన్ బజార్ జల మండలి మేనేజర్ ఎం కులశేఖర్ లుతెలిపారు. మంగళవారం బొగ్గుల కుంట లోని జలమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి వర్షపు చుక్కను భూగర్భ జలంగా మార్చాలన్నారు. వర్షపు నీటిని వృథా చేయకుండా, పునర్వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకోసం ప్రజలు తమ ఇంటి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి కరవు రాకుండా.. ఖాళీ ప్రదేశాల్లో వీటిని నిర్మించు కోవాలని సూచించారు. తమ డిప్యూటీ జనరల్ మేనేజర్ జలమండలి పరిధిలోని అన్ని సెక్షన్ పరిధిలోని ప్రాంతాల్లో మ్యాన్ హెరీళ్లలో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించకుండా వాటిల్లో ఎలాంటి వ్యర్థాలు వెయ్యొద్దని ప్రజలకు సూచించారు. "సీవరెజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ "గా మార్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చెయ్యాలని తెలిపారు.నల్ల కనెక్షన్ ఉన్న ప్రతి వినియో గదారుడు దీన్నొక బాధ్యతగా తీసుకుని సహకరించాలని కోరారు. సీవరెజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ గా మార్చాలనే లక్ష్యంతోఈ కార్యక్రమం చేపట్టమ న్నారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ప్రధానంగా దీర్ఘకాలికంగా ఉన్న సివెరెజ్ సమస్యలనివారణ, ఇంకుడు గుంతలనిర్మాణం దృష్టి పెట్టినట్లు చెప్పారు. వాటర్ ట్యాంకర్ డిమాండ్ తగ్గించడానికి వినియోగ దారులు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.

# పెండింగ్ డీఏలు, బిల్లులు విడుదల చేయాలి

**– ఉప ముఖ్యమంత్రి భట్టికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ వినతి**



హైదరాబాద్: పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ), పెండింగ్‌లోని వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నర్సిరెడ్డితోపాటు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. బకాయి ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలనీ, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం మూడు వాయిదాల డీఏలను విడుదల చేయలేదని తెలిపారు. ఉద్యోగులు,

ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సప్లిమెంటరీ వేతనాలు, సరెండర్ లీవులు, గత పీఆర్సీ బకాయిలు, మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ తదితర వేలాది బిల్లులు ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ సంబంధితుల ఖాతాల్లో జమ కావడం లేదని వివరించారు. 010 పద్దు ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు ప్రతినెలా మొదటి తేదీన వేతనాలు ఇస్తున్నారు కానీ గురుకులాలు, మోడల్ స్కూళ్లు, ఎయిడెడ్, కేజీబీవీ, యూఆర్ఎస్ సిబ్బంది, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మొదటి తేదీన వేతనాలు అందటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు ఇస్తామనీ, ఉద్యోగులందరికీ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామనీ, పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేస్తామంటూ మ్యానిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. పది నెలలు గడిచినా డీఏలు, పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డీఏలు తక్షణమే విడుదల చేయాలనీ, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి తీగల, మల్లారెడ్డి,,?

హైదరాబాద్: తెలంగాణలో రాజకీయా మరోసారి హీటెక్కే న్యూస్ ఇది. ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్న టీడీపీని పరుగులు పెట్టించే చర్యలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబుతో తెలంగాణలో చురుగ్గా ఉన్న నేతలు సమావేశమవుతున్నారు. చాలా రోజుల క్రితం బాబూ మోహన్ లాంటి వాళ్లు సమావేశమయ్యారు. ఇప్పుడు మరికొందరు హైదరాబాద్ నేతలు భేటీ కావడంతో ఆసక్తి నెలకొంది. ఈ ఉదయం టీడీపీ అధినేత చంద్రబాబుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు. మరో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం మాట్లాడిన నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. తన ఇంట్లో జరిగే పెళ్లి వేడుకకు చంద్రబాబును ఆహ్వానించేందుకే తాను సమావేశమైనట్టు మల్లారెడ్డి ప్రకటించారు. అంతకు మించి ప్రాధాన్యత లేదని అన్నారు. తాను మాత్రం టీడీపీలో చేరుతానని ప్రకటించారు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణ రెడ్డి. త్వరలోనే మంచి రోజు చూసుకొని చేరుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా టీడీపీ పాలన రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అప్పుడు ఎన్టీఆర్ హయాంలో ప్రజలకు పాలన ఫలాలు లభించాయని తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కారణంగా హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందన్నారు. అందుకు తానే సాక్ష్యమని అన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన ప్రణాళిలు సిద్ధంగా ఉన్నాయన్నారు తీగల కృష్ణారెడ్డి. దీనిపై చర్చించేందుకే చంద్రబాబు సమావేశమైనట్టు చెప్పుకొచ్చారు. అయితే వేరే పనుల్లో బిజీగా ఉన్న చంద్రబాబు వీటి గురించి తర్వాత మాట్లాడదామంటూ చెప్పారన్నారు. ఇన్ని రోజులు గుర్తింపు కలిగిన పెద్ద లీడర్ ఎవరూ లేకుండా ఉన్న టీడీపీకి తీగల పెద్దదిక్కు కానున్నారనే చర్చ నడుస్తోంది. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా తర్వాత రాష్ట్ర అధ్యక్ష పదవిని కూడా ఇంత వరకు ఫిల్ చేయలేకపోయింది అధినాయకత్వం. వరుస ఎన్నికల కారణంగా దీనిపై నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నా... అందుకు తగ్గ లీడర్ లేరనే వాదన కూడా ఉంది. ఇప్పుడు టీడీపీలో చేరేందుకు కీలకమైన నేతలు అంగీకరం తెలుపుతున్న వేళ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు సాగాలి తెలంగాణ నేతలు సూచిస్తున్నారు. పార్టీకి ఎవరు ఎంత వరకు అవసరమో గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు. మరోసారి వలస నేతలను నమ్ముకుంటే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. కృష్ణా రెడ్డి రాజకీయ జీవితం టీడీపీ నుంచే ప్రారంభమైంది. హైదరాబాద్ మేయర్‌గా పని చేసి అభివృద్ధిలో భాగమయ్యారు. 2002 నుంచి 2007 వరకు ఆ పదవిలో ఉన్నారు. అదే అనుభవంతో 2009 ఎన్నికల్లో మహేశ్వరం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో కూడా అదే నియోజవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ యాక్టివ్ అయ్యేందుకుగ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు.

# విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం

**– ఖనిజాన్వేషణ సహా నూతన రంగాల్లోకి ప్రవేశం**

**– ఖాళీ ప్రదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు**

**– సింగరేణి ఉద్యోగులకు లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి**



హైదరాబాద్: సింగరేణి కాలరీస్, విదేశీ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యంతో భవిష్యత్‌లో సరికొత్త ప్రాజెక్టులు చేపట్టనున్నట్టు డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కేవలం బొగ్గు ఉత్పత్తికే సింగరేణిని పరిమితం చేయబోమనీ, ఖనిజాన్వేషణతో పాటు బహుముఖంగా వ్యాపారాన్ని విస్తరిస్తామన్నారు. సోమవారంనాడిక్కడి మహాత్మా జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రుల పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరి తాము దాపరికాలు చేయడంలేదనీ, వచ్చిన లాభాల్లో కొంత శాతం కొత్త గనులు ప్రారంభించడానికీ, కొత్త వ్యాపారాలు చేపట్టేందుకు వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థలో తొలిసారిగా కాంట్రాక్ట్ కారిమ్రకులకు కూడా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. లాభాల వాటా, దీపావళి బోనస్, పండుగ అడ్వాన్స్‌లు కలిపి మొత్తం రూ. 1,261 కోట్లను కార్మికులు, ఉద్యోగులకు చెల్లించామని వివరించారు. దీపావళి బోనస్‌ను పండుగకు ముందు చెల్లిస్తామన్నారు.

భవిష్యత్‌లో బొగ్గు నిల్వలు తగ్గి, థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు ఉంటాయనీ, అందువల్ల సంస్థ మనుగడ కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమల్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించామన్నారు. థర్మల్, సోలార్‌తోపాటు ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపడతామనీ, దానికోసం కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో పనిచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి ప్రాంతంలోనిఖాళీ ప్రదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణం చేపడతామన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా, కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందనీ, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే మరిన్ని ఎక్కువ లాభాలు సాధించొచ్చని చెప్పారు. త్వరలో సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల పరిమితిని రూ. 8 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నామని ప్రకటించారు.

కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్ బలరాం స్వాగతోపన్యాసం చేశారు. సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్‌రావు, మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణరావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మెన్ బీ జనక్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్‌డిఎల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఆసం శ్రీనివాస్ 304 రోజులు పని చేసి, అత్యధికంగా 3 లక్షల 24 వేల 150 రూపాయలను లాభాల వాటాగా పొంది సింగరేణి టాపర్‌గా నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో కార్మికులు జెస్సిరాజ్ రూ.3 లక్షల పదివేలు, ఏ శ్రీనివాస్ రూ.3 లక్షలు, ఎమ్ తిరుపతి రూ.3 లక్షలు చొప్పున లాభాల వాటా చెక్కులను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పొందారు.

# 'హైడ్రా' చట్ట బద్ధత పై ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం

**– రేవంత్ సర్కార్ కు కౌన్సిల్ పూర్తి సంఘీభావం.**

**– మూసినది వెంబడి స్కూల్ పిల్లల ఆట స్థలాలు కేటాయించాలి.**

**– హైడ్రా పై రాజకీయ ప్రేరేపిత అడ్డంకులు సృష్టించవద్దు.**

**– పర్యావరణాన్ని కాపాడుకోవడంప్రతిఒక్కరి బాధ్యత.**

**– రాజకీయ పార్టీలు –ప్రజలకు ఎన్విరాన్మెంట్... కౌన్సిల్ విజ్ఞప్తి.**

హైదరాబాద్ అక్టోబర్8: చెరువులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం "హైడ్రా" ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, దానికి చట్ట బద్ధత కోసం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ ను గవర్నర్ ఏమోదించడంపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" హర్షం వ్యక్తం చేసింది. గవర్నర్ లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేసి ఆర్డినేన్స్ ఆమోదం నేపథ్యంలో కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం బాగ్ లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా పర్యావరణ ఉద్యమకారులు, ప్రేమికులు ఆశించిన చెరువుల సంరక్షణకు రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా తీసుకురావడం అత్యంత సంతోషకరమన్నారు. మానవ జీవనాన్ని నిర్దేశించే ప్రకృతి చెరువుల దురాక్రమణతో మనుగడ కోల్పోయే ప్రమాదం నెలకొందన్నారు. దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ఆపే ప్రయత్నం చేస్తుంటే కొందరు రాజకీయ ప్రేరేపితులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. చెరువులు కాపాడు కోవాల్సిన బాధ్యత ఒక్క అధికార పార్టీది మాత్రమే కాదన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసం హైడ్రాను అడ్డుకోవద్దని, హైడ్రా కూల్చివేతల కారణంగా నిజమైన పేదలు, బాధితులు ఉంటే వారికోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రంగయ్య హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క మూసీ నిర్వాసిత కుటుంబానికి కూడా ఇబ్బంది రానీయమన్న హామీ ని పార్టీలు, హైడ్రా వ్యతిరేకులు గుర్తించాలన్నారు. హైదరాబాద్ మహా నగర కళ్యాణం కోసం అందివచ్చిన హైడ్రా రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణలో కీలకం కానుందని ఆయన పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ, చెరువుల ప్రక్షాళన మహానగరాన్ని కాలుష్యానికి దూరంగా ప్రపంచ నగర వరుసలో తొలి స్థానంలో నిలబెట్టే అవకాశాన్ని హైడ్రా వ్యతిరేకులు మరువద్దని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యవస్థ మనుగడ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ "హైడ్రా" వ్యవస్థ ఒక అద్భుతంగా కౌన్సిల్ అధ్యక్షులు అభివర్ణించారు. కొందరి వ్యాపారం కోసం జరుగుతున్న పర్యావరణాన్ని నాశనాన్ని ఇక నైనా ఆపక పోతే భావితరాలు క్షమించవని, ఆ భావితరాల్లో మన వారసులు కూడా ఉంటారన్న నిజాన్ని మరువద్దని ఏ ఒక్కరూ మరువరాదని కోరారు. అంతేగాకుండా ప్రభుత్వం మూసీ నది సుందరీకరణలో మూసి ఒడ్డున నగర విద్యార్థులకు కావలసిన ఆటస్థలాలు, సామాన్య జనం సేద తీరేందుకు అవసరమైన పార్కులు తగిన స్థాయిలో కేటాయింపు జరపాల్సిన అవసరాన్ని మరువకూడదని సర్కార్ కు ఈ సందర్భంగా రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టబద్ధమైన పని పద్ధతులు కల్పించాలి

**– రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తాం : సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్**

**– రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా**




ముషీరాబాద్: మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టబద్ధమైన పని పద్ధతులు కల్పించాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్ అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలను శిక్షించాలన్నారు. చట్ట వ్యతిరేక చర్యలను సహించేది లేదని, యాజమాన్యాలను శిక్షించాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కార్మిక శాఖ కమిషనర్‌కు, కేంద్ర కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. అలాగే, 10వ తేదీన రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ ధర్నాలో ఎఫ్ఎంఆర్ఐఏ సంయుక్త ప్రధాన కార్యదర్శి కె.సునీల్ కుమార్, టీఎంఎస్ఆర్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.భాను కిరణ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఏ.నాగేశ్వరరావు, సదానందాచారి, ఐలయ్య, విద్యాసాగర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి లేడు

దేవరకొండ: దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, జయవీర్ రెడ్డి పాల్గోన్నారు. చైర్మన్ గా జమున మాధవరెడ్డి, వైస్ చైర్మన్ గా సర్వయ్య, డైరెక్టర్లు, పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు నక్కలగండి ద్వారా అన్ని కాలువలకి నీళ్లు ఎలా పంపాలి అని ఎప్పుడూ ఆలోచించే వాళ్ళం మేము. రైతుల సమస్యలు పరిష్కరించే పదవే మార్కెట్ కమిటీ పదవి. రైతుల కోసమే ఎస్ఎల్బిసి నీ ప్రారంభించామని అన్నారు.

2013 ఎన్నికల్లో బలు నాయక్ నీ ఒడగొట్టడానికి కుర్చీ వేసుకుని ఎస్ఎల్బీసీ కంపిల్ట్ చేస్తా అని చెప్పి ఎవ్వరూ దిక్కు లేకుండా పోయారు. ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి అందరూ ఎటుపోయారో తెలియదు. నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే మా లక్షం. దుర్మార్గుడు కేసీఆర్ సొరంగాన్ని పండబెట్టే దేవుడు కేసీఆర్ నీ ఫాం హౌస్ లో పండ పెట్టిండు. మిషన్ భగీరథ ద్వారా ఇంటికి నల్ల అని చెప్పి డబ్బులు అన్ని వృధా చేశారు. ఎస్ఎల్బిసికి బదులు పనికి మాలిన కాళేశ్వరానికి డబ్బులు వృధా చేశారు. కేసీఆర్ జగదీష్ రెడ్డి హరీష్ రావు నల్గొండకు అన్యాయం చేశారు. .రైతుల కోసం 2 లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పాం చేశామని అన్నారు. హరీష్ రావు మి ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి 15000.20000 వేసి మిత్తిలకే పోయినవి ఇంకా సిగ్గు లేకుండా మమ్మల్ని అంటుండు. దేవరకొండ నియోజకవర్గం లో 4000 ఇల్లు ఇస్తం. .వాళ్ళ లగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఉండము.ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం. పది ఏళ్లు అధికారం ఇస్తే 7లక్షల కోట్లు అప్పుచేసి పోయిండు కానీ ఒక్క ఇల్లు కట్టింది లేదు. .మాది పనిచేసే ప్రభుత్వం.ప్రపంచం లో ఎక్కడా కుడా ఈలాంటి సొరంగం లేదు. నెలలో ఎస్టి ఎస్సీ బీసీ హాస్టల్ లు ఏర్పాటు చేస్తాం. కేసీఆర్ ఎక్కడా ఉండొ తిలిదు.అసంబ్లి రాడని అన్నారు.

మూసి క్లీన్ చెయ్యొద్దు అంటున్నా హరీష్ రావు కేటీఆర్ ఫ్యామిలీతో పోయి నెల రోజులు మూసి పక్కన ఉందం. .అరె అండ్ బి శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో రోడ్స్ వేయించుకోకపోతే నా పేరు వేకంట్ రెడ్డి నే కాదు. 10 ఏళ్ళకెళ్లి జగదీష్ రెడ్డికి ఎస్ఎల్బీసీ ఉదయ సముద్రం తెలియదు మొహం కిందికి వేస్తే ఎత్తడం తెలియదు. .నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ కంచు కోట మళ్ళీ ఎలక్షన్ లో ఎవ్వరినీ కూడా మళ్ళీ కాళ్ళు పెట్టనివ్వమని అన్నారు.

# వైద్య-శాస్త్రంలో నోబెల్

న్యూయార్క్: వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసిన విక్టర్ అంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌కి 2024 వ సంవత్సరం నోబెల్ బహుమతి వరించింది. ఈ మేరకు స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో నోబెల్ ఎంపిక కమిటీ ప్రకటించింది. మైక్రోఆర్ఎన్ఏ కనుగొనడంతోపాటు పోస్ట్ ట్రాన్స్‌క్రిప్షనల్ జీన్ రెగ్యులేషన్‌లో దాని పాత్రపై అధ్యయనం చేసినందుకు వీళ్లద్దరికీ ఈ సంవత్సరంలో నోబెల్ బహుమతి వరించింది. దాదాపు 1 మి.మీ పొడవు గల సి. ఎలిగాన్స్ రౌండ్‌వార్మ్ గుర్తించినందుకు ఈ సంవత్సరం విక్టర్ అంబ్రోస్, గ్యారీ రువ్‌కున్ వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. పరిమాణం బట్టి అ.ఎలిగాన్స్ చాలా చిన్నగా ఉన్నప్పటికీ...సాధారణమైన జంతువుల్లో కనిపించే నాడీ, కండరాల కణాల వంటి అనేక ప్రత్యేక కణ రకాలను కలిగి ఉంది. ఈ కణజాలం ఎలా అభివృద్ధి చెందుతుంది, బహుళ సెల్యులార్ జీవులలో ఎలా పరిపక్వం చెందుతుంది అనేదానిని పరిశోధించడానికి ఇది ఉపయోగకరమైన నమూనాగా నోబెల్ జ్యూరీ గుర్తించింది.

# రోడ్డు ప్రమాద బాధితులకు న్యాయం చేయాలంటూ గ్రామస్తుల ఆందోళన.. భారీగా ట్రాఫిక్ జామ్



సంగారెడ్డి : రోడ్డు ప్రమాద బాధితులకు న్యాయం చేయాలంటూ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. గ్రామస్తుల నిరసనతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం గణేష్‌పూర్ గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. స్థానిక గ్రామ శివారులోని బీదర్– జహీరాబాద్ రోడ్డు మార్గంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న హద్నూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేసేలా చూస్తామని జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, హద్నూర్ ఎస్ఐ రామానాయుడు హామీ ఇచ్చారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అయినప్పటికి గ్రామస్తులు తమ ఆందోళన కొనసాగించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పంటరుణాల మాఫీపై ప్రధానికి లేఖ దేశ ప్రజలందరినీ మోసం చేయడమే

**- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసుకు మేలు చేసేందుకు ప్రధానికి అబద్దాలతో లేఖ**
**- రాసిన లేఖపై మీతో బహిరంగ చర్చకు నేను సిద్ధం ...**
**- మీరు సిద్ధమైతే తేదీ, వేదిక ఖరారు చేయాలి**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి సవాల్**

హైదరాబాద్ అక్టోబర్ 8: రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై ఆదివారం (2024 అక్టోబరు 06) నాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి రాసిన లేఖ కొన్ని వాస్తవాలను కప్పిపుచ్చేలా ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పిసిసి చీఫ్ గా మీరు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2023 డిసెంబర్ 09న రైతులందరికీ రూ.2 లక్షల వరకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చింది వాస్తవం కాదా? కానీ, ఆరు నెలలైనా రుణమాఫీ హామీ అమలు అడుగు ముందుకు పడకపోవడంతో, రైతుల్లో కాంగ్రెసు పట్ల నెలకొన్నఆగ్రహాన్ని గ్రహించిన మీరు ... 2024 మే నెలలో జరిగిన లోకసభ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెస్ ఎలక్షన్ క్యాంపేనులో భాగంగా 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామంటూ కనిపించిన దేవుళ్లందరిపైనా ఒట్టుపెట్టి మరీ హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా? తీరా ఆగస్టు 15 కల్లా మీరు పంట రుణాలను సగం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి, మగిలిని సగం మందికి మాఫీ చేయని మాట వాస్తవం కాదా? ఇదే విషయాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు శనివారం (2024 అక్టోబరు 05) నాడు మహారాష్ట్రలో జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని, రుణమాఫీ కోసం రైతులింకా ఎదురు చూస్తున్నారంటూ గౌరవ ప్రధాని మోదీజీ వాస్తవాలను వివరించారు. గౌరవ ప్రధాని మోదీజీ వ్యాఖ్యలు మహారాష్ట్ర రైతులను ప్రభావితం చేస్తాయని, ఆ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు విజయావకాశాలను దెబ్బతీస్తాయని మీ పార్టీ అధిష్టానం గ్రహించి మిమ్మల్ని ఆదేశిస్తే, మీరు గౌరవ ప్రధాని మోదీజీకి లేఖ పేరుతో కొన్ని వాస్తవాలను విస్మరిస్తూ, కొన్ని అబద్దాలను రంగరిస్తూ తెలంగాణ సర్కారు రైతులకు రుణమాఫీ చేసినట్టుగా చెప్పడం దేశ ప్రజలందరినీ తప్పుదోవపట్టించడం, మోసం చేయడం కాదా? సిఎంగా మీరు గౌరవ ప్రధానికి రాసిన లేఖలో రెండు వాస్తవాలను (1. రాష్ట్ర బడ్జెటులో రుణమాఫీ కోసం కేటాయించిన రూ.26 వేల కోట్లు 2. రుణమాఫీ కోసం క్యాబినెటు నిర్ధారించిన రూ.31 వేల కోట్లు) మాత్రమే వెల్లడించారు. కానీ, వీటితో ముడిపడి మీరు రైతులను మభ్యపెట్టి, మోసం చేసిన అంశాలను, మిగిలిన వాస్తవాలను విస్మరించి గౌరవ ప్రధానికి లేఖ రాయడం ద్వారా దేశ ప్రజలందరినీ తప్పుద్రోవ పట్టించడం, ముమ్మాటికీ మోసపూరితమే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ అంశంలో రైతులను మభ్యపెట్టి మోసం చేసిన తీరును ప్రశ్నిస్తూ మీకు రాసిన ఈ లేఖ కాపీని కూడా గౌరవ ప్రధాని మోదీజికి పంపుతున్నాను.ముఖ్యమంత్రి గారూ ... రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమేనారైతులకు పంటరుణాల మాఫీ అంశంపై టిపిసిసి చీఫ్ గా, ముఖ్యమంత్రిగా మీరు వివిధ సంధర్భాల్లో మాట్లాడిన మాటలకు, ఇచ్చిన హామీలకు, తీరా రుణమాఫీ జరుగుతున్న విధానానికి ఏమైనా పొంతన ఉందా? రుణమాఫీ అంశంలో మీరు రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్న తీరుకు సంబంధించి నేను సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరా ...

1. కాంగ్రెసు అధికారంలోకి వస్తే రైతులకు రూ.రెండులక్షల్లోపున్న పంటరుణాలను ఒకే దఫాలో అమలు చేస్తామని టిపిసిసి చీఫ్ గా మీరు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వలేదా.... మరి, సగం మంది రైతులకు రుణాలు మాఫీకాని మాట వాస్తవం కాదా?
2. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబరు 09వ తేదీన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరు హామీ ఇచ్చారు కదా ... మరి, పది నెలలైనా ఆ హామీ పూర్తిగా అమలు కాలేదు కదా?
3. రూ.రెండు లక్షల్లోపున్న పంటరుణాల మాఫీకి అవసరమయ్యే నిధుల మొత్తం రూ.49,500 కోట్లు ... అని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) మొదట్లోనే చెప్పింది వాస్తవం కాదా?
4. ఆ తర్వాత పంట రుణ మాఫీకి రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని 2024 మే నెల ఒకటో తేదీన గాంధీభవనులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రిగా మీరు మాట్లాడింది వాస్తవం కాదా?
5. లోకసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మీరు దేవుళ్లపై ప్రమాణం చేస్తూ 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్నది వాస్తవం కాదా?
6. దాని తర్వాత జరిగిన కేబినెట్ భేటీలో రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని నిర్ణయించింది వాస్తవం కాదా?
7. కానీ, తీరా రాష్ట్ర బడ్జెట్లో రుణమాఫీ పథకానికి కేటాయించింది రూ.26 వేల కోట్లు మాత్రమే అన్నది వాస్తవం కాదా?
8. తీరా 2024 జూలై 18 నుంచి ఆగస్టు 15 వరకు కేవలం 22 లక్షల 22 వేల మంది రైతులకు రూ.17 వేల 869 కోట్లు మాత్రమే మాఫీ చేసింది వాస్తవం కాదా? ఇది మొత్తం రుణ మాఫీ కావాల్సిన రైతుల సంఖ్యలో, అవసరమయ్యే నిధుల్లో సగం కంటే తక్కువ కాదా?
9. బీఆర్ఎస్ సర్కారు 2014లోనే లక్షలోపు రుణాలున్న 35లక్షల మందికి రుణ మాఫీ కోసం రూ.16,144 కోట్లు ఇచ్చింది. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అవసరమని తేల్చింది. ఈ లెక్కన రెండు లక్షల్లోపున్న పంటరుణాలను మాఫీ చేసేందుకు ఇపుడు 2024లో రూ.49,500 కోట్లు అవసరమన్న బ్యాంకర్స్ కమిటీ నివేదికను రాష్ట్ర సర్కారు ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు పక్కన పెట్టింది వాస్తవం కాదా?
10. అధికారులతో సిఎంగా మారు జరిపిన రుణమాఫీ రివ్యూ మీటింగులో రుణఖాతాలున్న రైతులు తెలంగాణలో సుమారు 70 లక్షల వరకు ఉండొచ్చని తేలని విషయం వాస్తవం కదా? ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు, కుటుంబ నిర్ధారణ చేసే రేషను కార్డు లేదనో, ఆధార్ కార్డులో తప్పు ఉందనో, ఇంకా ఏవేవో సాంకేతిక కారణాలతో లక్షలాది రైతులకు రాష్ట్ర సర్కారు రుణమాఫీ ఎగ్గొట్టింది వాస్తవం కాదా?.
11. సగం మందికిపైగా రైతులకు రుణమాఫీ జరగలేదని, ఇంకా రుణమాఫీ జరగాల్సిన రైతులు లక్షల సంఖ్యలో ఉన్నారని, వారంతా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆగ్రహంగా ఉన్నారని ఇంటలిజెన్సు రిపోర్టు ఇవ్వడం వల్లే, రుణమాఫీపై వరంగల్ లో కాంగ్రెస్ నిర్వహించతలపెట్టిన కృతజ్ఞతా సభ పూర్తిగా రద్దయింది వాస్తవం కాదా?
12. ఇంకా రుణాలు మాఫీ కావాల్సిన వారి వివరాలు సేకరించేందుకు ఆగస్టు 16 నుంచి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ... రూపొందించిన యాపులు ... రైతు కుటుంబ సర్వేలు ఏమయ్యాయి. 50 రోజులైనా ఇంకా రుణ మాఫీ కావాల్సిన వారి వివరాలను అధికారులు సేకరించలేకపోవడం సర్కారు వైఫల్యం కాదా?
13. రుణమాఫీ అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి గత 50 రోజులుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ... దీనిపై బిజెపి ప్రజాప్రతినిధులమంతా సెప్టెంబరు 31 నుంచి అక్టోబరు 01 వ తేదీ వరకు 24 గంటలపాటు నిరాహార దీక్ష చేసినా రాష్ట్ర సర్కారు స్పందించి శ్వేత పత్రం విడుదల చేయకపోవడం బాధ్యతా రాహిత్యం కాదా?

రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ చెప్పిందేంటి, చేసిందేంటి అనే వాస్తవాలపై మీరు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేస్తున్నాను. నాతో బహిరంగ చర్చకు మీరు సిద్ధమైతే, అందుకు తగిన తేదీని, వేదికను మీరే సిద్ధం చేయండి.బహిరంగ చర్చ వద్దనుకుంటే, రుణమాఫీతో పాటు కాంగ్రెస్ రైతులకిచ్చిన ఇతర హామీలపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీని సమావేశ పరచాలని డిమాండ్ చేస్తున్నాను

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం పోరాడుతాం

హైదరాబాద్: న్యాయవాదుల రక్షణకు చట్టం తెచ్చేవరకు పోరాడుతామని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఏర్పాటు చేసినా సమావేశంలోఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ 106 కోర్టులు. సుమారు 39 వేల మంది న్యాయవాదులుఉన్నారని తెలిపారు. న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు అధికమవుతున్నందున రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఘటనలే ఇందుకు ఉదాహరణ అన్నారు. మంథని లో న్యాయవాదుల దంపతుల హత్యతో మొదలుపెడితే ఎన్నో దాడులు జరిగినా ప్రభుత్వాలు కఠినచర్యలు తీసుకోకపోవడం వల్ల దాడులు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం తెచ్చే విషయంలో న్యాయవాదులనీ సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి విన్నవించనున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దేశంలో వివిధ వృత్తుల వారికి రక్షణ చట్టాలు ఉన్నాయని. న్యాయవాదులకు మాత్రం లేదని చెప్పారు

విధి నిర్వహణలో న్యాయవాదులపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న పోలీసుల తీరు అత్యంత భాధాకరమని తెలిపారు. దాడికి పాల్పడిన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం ద్వారానే న్యాయవా దులకు రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు.

# క్షుద్ర పూజల కలకలం

ఖమ్మం: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో క్షుద్ర పూజలు స్థానికులను కలవరపెడుతున్నాయి. గత రాత్రి ఆదివారం కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి, క్షుద్ర పూజలకు వినియోగించిన వస్తువులను ఒక మూటగా కట్టి మూడు రోడ్లు కలిసిన ప్రాంతంలో వేయడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోనీ తుంబూరు, సదాశివపేట, భీమవరం మూడు గ్రామాలు, మూడు దారులు కలిచే ప్రాంతంలో ఈ క్షుద్ర పూజలు నిర్వహించిన సామాగ్రిని మూటగట్టి పెట్టడంతో.. ఆ ప్రాంతంలోని రైతులు తమ పొలాలకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం క్షుద్ర పూజలు జరుగుతుండటంతో రైతులు పొలాలకు రావాలంటే భయపడుతున్నారు. అధికారులు ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి క్షుద్ర పూజలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... స్థానికంగా ఉన్న వారిని విషయం ఏమిటి అని అడిగితే... చెబితే తమ పైన ఎక్కడ ఇలాంటి క్షుద్ర పూజలు జరుగుతాయో అని భయాందోళనకు గురవడం కోస మెరుపు.

# బైకులో పాము?

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎదళ్ళపెల్లి గ్రామానికి చెందిన ఎల్ది వీరన్న గౌడ్... వృత్తిరీత్యా కల్లు గీతా కార్మికుడు. నిత్యం తనకున్న హోండా సిడి 100 ద్విచక్ర వాహనంపై కళ్ళు గీసేందుకు కళ్ళు మండపం సమీపంలో గల చెట్ల వద్దకెళ్లి కళ్ళు గీసి అక్కడే విక్రయించి ఇంటికి చేరుకుంటాడు. రోజువారి లాగానే ఈరోజు కూడా చక్ర వాహనంపై తాడిచెట్ల వద్దకు వెళ్లిన వీరన్న తన చేతిలో ఉన్న కళ్ళు సీసాను ద్విచక్ర వాహనం సీటు పక్కన ఉన్న కొండికి కలిగిస్తుండగా... సీటు కింద పాము కనిపించింది... భయాందోళనకు గురైన వీరన్న గ్రామానికి చేరుకొని.

మెకానికల్ తీసుకొని తన వాహనం వద్దకు చేరుకున్నాడు. తనతో వెళ్లిన మెకానిక్ సీటుకు రెండు వైపులా ఉన్న రెండు ప్లేట్లు తొలగించాడు. సీటును కదిలించగా అందులో నుండి ప్రమాదకరమైనటువంటి విష సర్పం బయటికి వచ్చింది. దీంతో అక్కడున్నవారు కర్రతో కొట్టి పామును చంపారు. పామును పరిశీలించగా అది పొడుగాటి కట్లపాముగా గుర్తించారు. పాము ద్విచక్ర వాహనం సేటు కింది నుండి బయటికి రావడంతో వీరన్న ఊపిరి పీల్చుకున్నాడు.

# వచ్చే విద్యా సంవత్సరం నుండి మోడల్ స్కూల్ మాదిరి బీసీ గురుకులాలు

**- పదవ తరగతి పాస్ కాగానే నేరుగా ఇంటర్మీడియట్**
**- బీసీ గురుకులాల్లో ఎన్ఎస్ఎస్,ఎన్సిసి,స్కౌట్స్ అండ్ గైడ్స్**
**- అన్ని గురుకులాల్లో ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు**
**- బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 15-31 లోపు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి**
**- బీసీ గురుకులాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి**
**- గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**- హాస్టల్ వార్డెన్ ల ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం..**
**- బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ అక్టోబర్ 8: ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం విద్య కు ప్రథమ స్థానం కల్పిస్తున్నామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బంజారాహిల్స్ లోని కొమురంభీమ్ భవన్ లో జరిగిన బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కలిసి దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గురుకులాల పనితీరు పై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ లకి మించి తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు రాబోతున్నాయని ఇందు కోసం ఈ సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీ గురుకులాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. అధికారుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. మెస్ చార్జీల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గ్రీన్ ఛానెల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు అదనపు కరికులం యాక్టివిటీస్ దృష్టి సారించాలనీ సూచించారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రస్తుతం మోడల్ స్కూల్ లో అమలవుతున్న మాదిరి గురుకులాల్లో కూడా పదవ తరగతి ఉత్తీర్ణత కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్ కంప్యూటర్ తో పాటు అన్ని కోర్స్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు రెడ్ క్రాస్, ఔఅఅ, ఔూా , స్కౌట్స్ అండ్ గైడ్స్ లలో ప్రతి విద్యార్థి రెండిటిలో ఉండేలా చూడాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సూచించారు. అన్ని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.గురుకులాల్లో ఏఎన్ఎం లు విధిగా విద్యార్థుల ఎత్తు ,బరువులు కొలవడంతో పాటు రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. గురుకుల సమస్యల పై ఎమ్మెల్యే ,ఎంపి ఆ జిల్లా మంత్రి ,ఎమ్మెల్సీ లు వారి నిధుల నుండి కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 15 - 31 లోపు ప్రతి గురుకులాల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వారి నుండి సలహాలు సూచనలు తీసుకొని ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు.

దసరా పండగ లోపు రెంటెడ్ గురుకుల భవనాలకు 50 శాతం అద్దె చెల్లిస్తామని యజమాని తో మాట్లాడి భవనాల్లో మౌలిక వసతులు కల్పించేలా వారితో మాట్లాడాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు , కల్చరల్ యాక్టివిటీస్ , ఫిజికల్ ఫిట్నెస్ , వ్యాసరచన పోటీలు ఏదైనా అంశంపై డిబెట్ లు ,సైన్స్ ఇన్నోవేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టడీ సర్కిల్ల ద్వారా మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేయాలని , రికార్డు ఆన్లైన్ క్లాస్ లు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గురుకుల లో బాక్స్ ఏర్పాటు చేసి ఆర్సిఓ లు పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులలకు స్థల పరిశీలన చేయాలని త్వరలోనే భావనల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గురుకులాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని 11 వందల కోట్లతో 25 వేల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామని 19 వేల మందికి ప్రమోషన్లు ,35 వేల మందికి బదిలీలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు . ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నియామకాలు పూర్తి చేశామన్నారు. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మోడల్ స్కూల్ సిబ్బందికి కూడా బదిలీలు పూర్తి చేశామని తెలిపారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్ కి మంచి చరిత్ర ఉందని నాణమైన విద్యతో పాటు పిల్లల్లో క్రియేటివిటీ పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు 360 రోజుల్లో 300 రోజులు మీతోనే ఉంటారని వారిని మీ సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని సూచించారు. నాయకత్వ దోరణి లో బిసి గురుకులాలు వెళ్తున్నాయని సూచించారు. ఎస్సి ,ఎస్టీ, మైనార్టీ గురుకులలకు బీసీ గురుకులాలు ఆదర్శంగా ఉన్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వచ్చిన తరువాత మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఉండవన్నారు. సంవత్సరానికి 5-6 లక్షలు ఫీజ్ కట్టిన అలాంటి స్కూల్ లు ఉండవని ముఖ్యమంత్రి గారి ముందస్తు దృష్టితో కొత్తగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు వస్తున్నాయన్నారు ఒక్కో విద్యార్థి ఒక్కో అంశంలో నిపుణులుగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ లు ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారే సమస్య పరిష్కారం చేసుకొని రావాలని సూచించారు. డిబిసిడివోస్ , ఏడిబిసిడివోస్ పోస్టులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. బీసీ గురుకులాల్లో చదివే పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు. సమావేశంలో బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు , ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిబిసిడివొస్, ఏడిబిసిడివొస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ ,హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

# వరంగల్ తహశీల్దార్ పై దాడి




**- ఎనుమాముల పోలీస్ స్టేషన్ లో తహశీల్దార్ పిర్యాదు**

వరంగల్: వరంగల్ మహ నగర పాలక సంస్థ పరిధి 14 వ డివిజన్ ఎస్ఆర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని బతుకమ్మ పండుగ కోసం ఏర్పాట్లు చేసే నిమిత్తం తమ సిబ్బందితో మంగళవారం వెళ్ళగా ఎస్ఆర్ నగర్ కు చెందిన ఒక బీఆర్ఎస్ లీడర్ అక్కడ ఉన్న ప్రజలను ఉసిగొల్పి హైడ్రా పేరుతో తహశీల్దార్ ఇండ్లు కూల్చడానికి వస్తున్నారని ప్రజలకు అసత్య ప్రకటన ప్రచారం చేసి తమ పైన దాడి చేశారని స్థానిక తహశీల్దార్ ఇక్బాల్ తెలిపారు. వరంగల్ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.విధి నిర్వహణ కోసం వెళ్లిన వరంగల్ ఎమ్మార్వో ను ఎస్ఆర్ నగర్ కాలనీవాసులు అడ్డుకున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్సార్ నగర్ బతుకమ్మ ఆటస్థలం పరిశీలించడానికి సిబ్బందితో వెళ్లినమని అన్నారు. ఒక టీఅర్ ఎస్ లీడర్ ప్రభుత్వ స్థలానికి ఇంటి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నాడని తమకు తెలిసిందని చెప్పారు.తమ పై దాడికి పాల్పడ్డ వారిపై ఎనుమాముల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మని వరంగల్ ఎమ్మార్వో తెలిపారు. తమ పైన జరిగిన దాడి గురించి కలెక్టర్ కు తెలిపినామని అన్నారు.

# సెక్రటేరియట్ ఎఫ్టీఎల్‌లో ఉంటే లేని ఇబ్బంది.. పేదల ఇండ్లు ఉంటే ఏంటి?

## ప్రభుత్వంపై అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నల వర్షం

హైదరాబాద్: హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**